


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,14 అక్టోబర్ 2025

8 పేజీలు




### అంగరంగ వైభవంగా

# వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు

- కన్నుల పండువుగా వెంకటేశ్వరుని కళ్యాణం
- సింహవాహనంపై విహరించిన భక్తవత్సలుడు
- జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం







**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా పేరుగాంచిన శ్రీదేవి భూదేవి సమేత వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి13వవార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు స్వామివారు సింహ వాహనంపై ఆలయ మాడవీధులలో విహరించి భక్తులకు అభయ ప్రదానం చేశారు. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వానికి లోనయ్యారు. ఆలయ పరిసరాలన్నీగోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించాయి. పండితులు ఖండవల్లి రాజేశ్వర ప్రసాద్‌ఆచార్యులు ఆధ్వర్యంలో ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, అష్టకళశా రాధన, మహా స్నపనము, ప్రధాన హోమములు, జగత్ కళ్యాణ నిమిత్తం శ్రీ శ్రీనివాస కళ్యాణం, దిగ్దేవతా బలిహరణ,నీరాజన మంత్రపుష్పములు,తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హోమములు,విశేషార్చన,చతుర్వేద స్వస్తి, దిగ్దేవతా బలిహరణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ,రాత్రియోగ నారసింహ అలంకరణ లో సింహవాహనసేవతదితర కార్యక్ర మాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులుతరలివచ్చి కార్యక్ర మాలను తిలకించిపులకించారు. ఈసందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యుత్ వెలుగుల మధ్య సాగిన వాహన సేవ అధ్యంతం కడు రమణీయంగా సాగింది. వివిధ కళాకారుల నాట్య బృందాలు వాహనం వెంటరాగాస్వామివారు నయనానంద కరంగా దర్శనమిచ్చారు. స్వామివారికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తరుపున చైర్మన్ ముదునూరి వెంకటరాజు,సత్య శ్రావణి దంపతులు; ఆలయడిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, కనకదుర్గాదేవి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు అందించారు. నేడు ఉదయం అష్టదళ పాదపద్మారాధన, సాయంత్రం హనుమత్ మూల మంత్ర హవనము,అష్టోత్తర శతకల సారాధన, పంచస య్యాధి వాసము, రాత్రి మలయప్ప అలంకరణతో గరుడ వాహన సేవ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి.

# సూపర్ జీఎస్టీ అమలతో నిర్మాణ ఖర్చులు తగ్గుదల

– శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ నూతన విధానంతో నిర్మాణ రంగ వినియోగదారులకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు రేచర్ల పేట ప్రాంతం నందు పర్యటించి జీఎస్టి నూతన విధానాన్ని స్థానికప్రజలకువివరించారు. ఈసందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వ్యవసాయయంత్రాలు,ఆక్వాకల్చర్ పరికరాలు,ఎలక్ట్రానిక్ వస్తువులు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై జీఎస్టీ తగ్గించి నూతన జీఎస్టి

- తరువాయి 2లో..

## ఖరీఫ్ సీజన్ 2025-26 రైతు సేవా కేంద్రాల ద్వారా  ఖరీఫ్ ధాన్యం సేకరణ

- అక్టోబర్ 17 నుండి కొనుగోళ్లు
- జిల్లాలో 221 కొనుగోలు కేంద్రాలు  సిద్ధం చేశాం
- కలెక్టరేట్‌లో కరపత్రాలు ఆవిష్కరణ -కలెక్టర్ కీర్తి చేకూరి
- జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో రైతు సేవా కేంద్రాల  ద్వారా ధాన్యం కొనుగోలు కార్యక్రమం అక్టోబర్ 17వ తేదీ నుండి ప్రారంభం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. జిల్లాలో మొత్తం 221 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ సంయుక్త కలెక్టర్ వై మేఘా స్వరూప్ తెలియ చేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణ నేపథ్యం లో ధాన్యం కొనుగోలు విధానం, కనీస మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలు మరియు సిబ్బంది బాధ్యతలపై రైతులకు అవగాహన కరపత్రాలను కలెక్టర్ కీర్తి చేకూరి, సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, “ఏ రైతు కూడా కనీస మద్దతు ధర కంటే తక్కువకు తన పంటను అమ్మాల్సిన అవసరం లేదన్నారు. దళారులు, మధ్యవర్తులు లేకుండా

- తరువాయి 2లో..

## జీఎస్టీ తగ్గింపుపై రామచంద్రపురంలో విస్తృత ప్రచారం

సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన
బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్

- మిగతా 2 లో..



## పవన్ రాజోలు పర్యటనపై సమీక్ష



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఈ నెల 17వ తేదీ శుక్రవారం రాజోలు నియోజకవర్గంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే.పవన్ కళ్యాణ్ పల్లె పండుగ 2.0పనులను ప్రారంభించనున్నారని రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి

- తరువాయి 2లో..

### 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన

# పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని నిలుపుతాం

**పర్యాకట శాఖ మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 2025-26 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14,15 తేదీల్లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్‌లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖప్రత్యేకకార్యదర్శి అజయ్‌జైన్,ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్‌పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్

- తరువాయి 2లో..



# 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని నిలుపుతాం

మొదటిపేజి తరువాయి

క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయమిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో 'ఛాలెంజ్ మోడ్' లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది.

ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇప్పటికే దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని, రెండు రోజుల ఉదయ్ పూర్ సమావేశం అనంతరం కేంద్రం ఆమోదంతో మరో రెండు, మూడు పర్యాటక ప్రాజెక్టులు ఏపీకి వచ్చే అవకాశం ఉందని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో పాటు అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల పర్యాటక మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# సూపర్ జీఎస్టీ అమలతో నిర్మాణ ఖర్చులు తగ్గుదల

మొదటిపేజి తరువాయి

2.0అమలుచేయడం జరుగ తుందని, జీఎస్టీ స్లాబ్ నూతన విధానంతో వ్యాపారాలకు అమ్మకాలు పెరుగుదల, నిర్మాణ ఖర్చులు తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, అంబటి చిన్న, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, దేవు జయలక్ష్మి, వీరమరెడ్డి వెంకటలక్ష్మి, బొడ్డుపల్లి నాని, చిట్నీడి దారా ప్రసాద్, బొంతు సత్యనారాయణ ప్రసాద్, గాది శివరామకృష్ణ, బత్తిన ఉమా, పులుగు దేవయాని, బత్తుల భవాని, సందక బాలకృష్ణ, కర్నీడి వర ప్రసాద్, లాలు, కనితి నాగలక్ష్మి, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో సందడి చేసిన కిరణ్ అబ్బవరం"K- RAMP"




**సినిమాను ఆదరించాలని కోరిన కిరణ్**

**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ : ఖ–=ూవీ కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన ఈ సినిమాను జైన్స్ నాని దర్శకత్వం వహించారు.

ఈ చిత్రం అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది. సాయి కుమార్, వెన్నెల కిషోర్ చంద్రికా రవి వంటివారు నటించిన ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీకి వచ్చిన కిరణ్ అబ్బవరంకు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా.మేడపాటి శ్రీనివాస రెడ్డి పుష్పగుచ్ఛము అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన హీరో ఆదిత్యతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని ఆదిత్య అంటే తన సొంత సంస్థగా భావిస్తానని అన్నారు. ఈ నెల 18 న థియేటర్లలో సందడి చేయనున్న తన ఖ– =ూవీ మూవీ అందరూ థియేటర్ లోనే చూసి అఖండ విజయం అందించాలని కోరారు. గత వైవిధ్య భరితమైన చిత్రాలవలె ఈ చిత్రం కూడా అందరికీ నచ్చుతుందని అన్నారు. ఆదిత్య ప్రో.ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆదిత్య యూనివర్సిటీలో చిత్ర ప్రమోషన్‌కు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. హీరోను ఆనందంలో విద్యార్థులు ఉత్సాహంగా సెల్ఫీలకు, ఫోటోలకు ఎగబడటంతో క్యాంపస్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో డీన్‌లు డా. డి. కిషోర్,ప్రో. వి.సత్యనారాయణ, హాస్టల్ ఇంచార్జ్ జి. హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ 2025-26 రైతు సేవా కేంద్రాల ద్వారా ఖరీఫ్ ధాన్యం సేకరణ

మొదటిపేజి తరువాయి

రైతు సేవా కేంద్రాల ద్వారానే ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. ప్రతి దశలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకున్నామనీ తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు ద్వారా మాత్రమే విక్రయించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, "ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తామని తెలిపారు. అక్టోబర్ 17 వ తేదీన గౌరవ ప్రజా ప్రతినిధుల సమక్షంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో ఈ –పంటలో నమోదు చేసుకున్న రైతుల నుండి మాత్రమే ధాన్యం కొనుగోలు జరుగుతుందనీ వెల్లడించారు. ప్రతి రైతు కనీస మద్దతు ధర పొందేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్ (1967/8309487151)ను సంప్రదించవచ్చు," అని సంయుక్త కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు.

–రైతన్నలకు విజ్ఞప్తి: రైతన్నలు నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా తమ ధాన్యాన్ని సిద్ధం చేసుకోవాలి. =ాఖ నుంచి జారీ చేసిన కూపన్ ఆధారంగా మాత్రమే ధాన్యం సేకరణ జరుగుతుంది. ధాన్యం విక్రయించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లర్‌ను సంప్రదించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం జమ చేసే మొత్తమంతా నేరుగా రైతు ఖాతాలో జమ అవుతుంది. ఎవరికైనా సమస్యలు, ఆలస్యం లేదా ఫిర్యాదులు ఉన్నా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1967 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 8309487151 ను సంప్రదించవచ్చు. ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర ప్రకారం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయబడుతుంది. ఖరీఫ్ సీజన్ 2025–26కు గ్రేడ్–ూ రకానికి 2389, సాధారణ రకానికి 2369 క్వింటాల్‌కు నిర్ణయించబడింది.

–ఆర్ ఎస్ కే సిబ్బందికి సూచనలు: రైతు సేవా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే వ్యవసాయ సహాయకులు, సాంకేతిక సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తమ విధులు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశలో నాణ్యతా పరీక్షలు ఖచ్చితంగా చేయాలి. రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వడంలో విఫలమవకూడదు. కూపన్లు, షెడ్యూల్ వివరాలు, చెల్లింపులు మరియు రవాణా సదుపాయాలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలి. ధాన్యం కొనుగోలు రికార్డులు మరియు చెల్లింపుల వివరాలు =ాఖ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి. ఈ కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమంలో డిఆర్ఓ టి సీతారామమూర్తి, జిల్లా పౌర సరఫరా అధికారి వి పార్వతి, జిల్లా మేనేజర్ (సి ఎస్) బి గణేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుపై రామచంద్రపురంలో విస్తృత ప్రచారం

**సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:** ఎన్డీఏ కూటమిప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో,వ్యాపారుల్లో అవగాహన కల్పించేం దుకు మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు ఆధ్వర్యంలో సోమవారం రామచంద్రపురంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ బైక్ అవగాహన ప్రచార ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమై రాజగోపాల్ సెంటర్ వరకు సాగింది. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు చేకూరే ప్రయోజనాలు పై వ్యాపారులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ధరల వ్యత్యాసం తెలుపుతూ ప్రదర్శించిన ఎగ్జిబిషన్‌ను మంత్రిసుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టి – సూపర్ సేవింగ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. దీని కోసం ఇంటింటా ప్రచార అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టామన్నారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలు, వ్యాపారులు వద్దకు వెళ్లి సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కరపత్రాలు అందచేసి, జీఎస్టీ నూతన సంస్కరణల ద్వారా చేకూరె ప్రయోజనాలను వివరిస్తున్నామన్నారు. జివిస్టి స్లాబులు తగ్గింపుతో నిత్యవసరాల వస్తువుల ధరలతో పాటు, సామాన్య ప్రజలకు సైతం ప్రయోజనం చేకూరేలా జీఎస్టీ రేట్లు తగ్గించారన్నారు. జివిస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యయమని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 19 వరకు జీఎస్టీ పై ప్రజలకు అవగాహన కలిగేలా అవగాహన సదస్సులు, ర్యాలీలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యా ప్తంగా జీఎస్టీ పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు పాల్గొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ రాజు, స్టేట్ జివిస్టి అసిస్టెంట్ కమిషనర్ పి.సత్యనారాయణ, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ రాజోలు పర్యటనపై సమీక్ష

మొదటిపేజి తరువాయి

అధికారులతో ఈ నెల 17వ తేదీ శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రాథమికస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ మొట్టమొదటిసారిగా రాజోలు నియోజకవర్గం పర్యటనకు వస్తున్నందున పక్కాగా ఏర్పాట్లు గావించి విజయవంతం చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆయన కోరారు. శంకరగుప్తం మురుగు కాలువ విధ్వంసం మూలంగా 15 గ్రామాల్లో ఉప్పు నీరు పైకి రావడం డ్రైనేజీ పూడిక తీయకపోవడంతో సుమారు అర్థ కిలోమీటర్ పొడవునా డ్రైనేజీ నీరుపైకి పొంగి ప్రవహించడంతో సుమారు లక్ష కొబ్బరి చెట్లు చనిపోయి రైతులు తీవ్రమైన ఇక్కట్లను ఎదుర్కొన్నారన్నారు. ఇటీవలనే శంకర్‌గుప్తం ట్రైన్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు నిమ్మల రామానాయుడు సందర్శించి కూడికతీత కొరకు 9 కోట్ల 7 లక్షలు గ్రాంట్ ఇప్పిస్తానని అదే విధంగా గట్లు బలోపేతానికి 6కోట్లు నిధులు ఇప్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇదే విషయమై శాసనసభ సమావేశాలలో ఉపముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని ఈమేరకు ఆయనస్వయంగా పరిశీలనకురావాలని ఆహ్వానించడం జరిగిందని అదే విధంగా పల్లె పండుగ 2.0 పనులను ప్రారంభించేందుకు సిఎస్ఆర్ నేషనల్ గ్రీన్ ట్రిబునల్ నరేగా అనుసంధానంతో చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలు నిర్వహించేందుకు వస్తున్నట్లు వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి తొలుత కేసనపల్లి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకొని బ్రిడ్జ్ వ్యూపాయింట్ నుండి డామేజీని పరిశీలించి అనంతరం సుమారు 200 మంది రైతులతో ముఖాముఖిగా మాట్లాడ తారని చిన్న ప్రెస్ బ్రీఫ్ ఇస్తారని తెలిపారు. అనంతరం ముల్కీపల్లి సెంటర్ చేరుకొని కాట్రేనిపాడు లంక వద్ద 7 గ్రామాలకు రోడ్డు వేయుటకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఆర్డిఓ అమలాపురం మొత్తం కార్య క్రమం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏపీ ఈపీడీసీఎల్ పర్యటన ప్రదేశాలలో విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. వేదిక వద్ద త్రాగునీటి ఏర్పాట్లు ఆర్డబ్ల్యూఎస్ విభాగం చేపట్టాలన్నారు. కాన్వాయ్ ఏర్పాట్లు అదనపు ఎస్పి జిల్లా రవాణా అధికారి చేపట్టాలన్నారు. సిపిఓ నివేదిక తయారు చేయాలని, జిల్లా పౌర సమాచార శాఖ వారు మీడియా కోఆర్డి నేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డిఆర్ఓ కే.మాధవి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు...



- పిఠాపురం గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం
- బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దుర్గాదేవి ఆధ్వర్యంలో... స్థానిక పిఠాపురం జగ్గయ్య చెరువు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల నందు ఐసిడియస్ ప్రాజెక్ట్ పిఠాపురం మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి.దుర్గారాణి మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం అక్టోబర్ 11న నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ సంవత్సరం ఒక అంశంపై అవగాహన కల్పించడంలో భాగంగా... ఈ సంవత్సరం "బాలికగా నాతోనే మార్పు - రండి ముందుకు " అనే అంశం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్ట పరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం పై, వివక్షత పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, బాల్యవివాహాలు వల్ల జరిగే అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియ జేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకలు అక్టోబర్ 11 నుండి 18 వరకు జరగనున్నాయని, ఈ సమావేశాలలో బాలికలకు వ్యాసరచన పోటీలు మరియు ఆటల పోటీలు కూడా నిర్వహించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

పిఠాపురం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె అరుణ మాట్లాడుతూ...

ప్రతి విద్యార్థి కి ఒక లక్ష్యం ఉండాలని, విద్యార్థి లక్ష్యం వైపు తప్ప వ్యామోహాలవైపు మరలకూడదని, బాలికలు విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాలికను రక్షిద్దాం... బాలికను చదివిద్దాం అనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలని, బాలలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎవరైనా ఆకతాయిలు బాలలను ప్రేమ పేరుతో వేధించినా లేదా లైంగిక వేధింపులకు గురిచేసినా, బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతున్నట్టు సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసు 112 కి ఫోన్ చేసి సమాచారం అదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపల్ పి. సుజాత, స్టాఫ్ నర్స్ సి.హెచ్. సుసన్న, తెలుగు టీచర్ శాంతి, అంగన్వాడీ కార్యకర్తలు టి. వెంకట లక్ష్మి, పి.నాగమణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందిన సాయిరాం స్టిల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ సాయిరాం స్టిల్స్‌అధినేత గుణ్ణం శ్రీను ఆర్థిక సాయంతో అన్నా క్యాంట ీన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమ ంలో ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు,కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య,



మారిశెట్టి రాధా, మారిశెట్టి గంగ, దేగల సత్తిబాబు, ఎండి కాజా, బద్ది సురేష్, దుర్గపు ప్రకాష్, బోండావీర సత్య ,తదితరులు పాల్గొన్నారు.

# కానూరు సెక్టార్ పోషణ్ మా మాసోత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు సెక్టార్ పరిధిలోగల పెరవలి మండలం కానూరు గ్రామంలో పోషణ్ మా మాసోత్సవాలు అక్టోబర్ 13వ తేదీ సోమవారం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు పిల్లలకు అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మధుపూర్ణ చందు , జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజని,సొసైటీ ప్రెసిడెంట్ వాకలపూడి వీర్రాజు, ఎంపీటీసీ కోలా లక్ష్మీ సీతయ్య నాయుడు , వార్డు మెంబర్ బూరుగుపల్లి రాజు, కానూరు గ్రామ టిడిపి అధ్యక్షులు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ , పెరవలి మండల ఐటీడీపీ అధ్యక్షులు కొమ్మిశెట్టి రామకృష్ణ , జనసేన గ్రామ అధ్యక్షులు రంకిరెడ్డి ప్రసాద్, చోడపునీడి మూర్తి , మాజీ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు , అంగన్వాడి సూపర్వైజర్ సరోజిని హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి సిడిపిఓ ఆశా రోహిణి బాలింతలు ఇతరులకు పౌష్టికాహారం గురించి చాలా చక్కగా వివరించి చెప్పారు.

ఈ సీమంతాలు అన్నప్రాసనల కార్యక్రమమును శిరిగినీడి శేషగిరిరావు, వాకలపూడి వీర్రాజు, ముళ్ళ పూడి రాజేంద్రప్రసాద్, బూరుగుపల్లి రాజు, కోలా సీతయ్య నాయుడు ఆర్థిక సహాయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం సిడిపిఓ ఆశారోహిణి గారిని కానూరు గ్రామనాయకులు మరియు అంగన్వాడీ టీచర్లు శాలువ కప్పి సత్కరించారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తపేట ఎస్సై జి.సురేంద్ర తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పలివేల గ్రామం శేరేపాలెం కు చెందిన అరిగెల నాగభూషణం(34) వ్యవసాయ కూలీపని చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం మద్యం సేవించి ఇంటికి వచ్చి తన పడకగదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. ఇంతలో తన భార్య చూసి ఇంటి పక్కనే ఉన్న వారిని పిలిచింది. వారు వచ్చేసరికి ఆ గదిలో ఉన్న ఫ్యాన్ కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు జరిపి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై మృతుని చిన్నన్నా చిన్న సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఎమ్మెల్యే బండారుకు బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రిక

- మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ అధికారులు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు,దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ముదు నూరి వెంకటరాజు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావును వాడపాలెం గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

# సిపిఆర్ అవగాహనా వారోత్సవాలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం CARDIO PULMONARY RESUSCITATION(CPR - హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య) అవగాహనా వారోత్సవాలు 13.10.2025 నుండి 17.10.2025వరకు దేశమంతటా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమైనంతవరకు ప్రతి పౌరునికి జూ= పై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టబడింది. ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం 13.10.2025 సోమవారం, ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేయబడింది. కాబట్టి ప్రతీ పౌరు ఈ సిపిఆర్ పై అవగాహన పెంచుకొని సుశిక్షితులైతే అత్యవసర పరిస్థితుల్లో ఇతరులకు ప్రాణదానం చేసే అవకాశం పెరుగుతుంది." ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శివప్రసాద్, అనాటమీ విభాగాధిపతి డా.శారద, ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.దుర్గ ప్రసాద్, అలాగే కళాశాల ఇతర విభాగాల అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్స్, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ & హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, ప్రభుత్వ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం, డా. వి. వి. ఈ కార్యక్రమాన్ని నేరుగా నిర్వహించారు. ప్రజలందరికి జూ= పై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం చేపట్టబడింది.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ,
ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు,
మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# పట్టణ పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి

**– "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" కార్యక్రమం కింద కొత్త దశ ప్రారంభం**
**– బ్రోచర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" దార్శనిక కార్యక్రమం ప్రకారం పట్టణ ప్రాంత పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలను సృష్టించేందుకు మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మునిసిపల్ ఏరియాస్ ఆధ్వర్యంలో జీవనోపాధి ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో"ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త" బ్రోచరును కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ , జిల్లాలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల స్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు వారి కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మొదటి దశలో ప్రతి సిటీ లెవెల్ ఫెడరేషన్‌కి నాలుగు యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. అందులో మూడు కొత్త యూనిట్లు, ఒక అప్‌గ్రేడేషన్ యూనిట్ ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. అదనంగా ప్రత్యేక ప్రాజెక్టులలో భాగంగా డిజి లక్ష్మి ప్రాజెక్ట్ మరియు ప్రధాన్ మంత్రి సూర్య ఘర్ ప్రాజెక్టను కూడా అమలు చేయలని కలెక్టర్ ఆదేశించారు. "పట్టణ పేద కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించడానికి ప్రతి స్వయం సహాయక సంఘం నుంచి కనీసం ఒక పారిశ్రామికవేత్తను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలోని అధికారులు సమన్వయంతో ముందుకు సాగి నిర్ణయించిన సమయపట్టికలో ఈ యూనిట్లను గ్రౌండ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. "పారిశ్రామిక యూనిట్లు విజయవంతంగా నిలబడటానికి సాంకేతిక మద్దతు, బ్యాంకు రుణ సదుపాయాలు, మరియు అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాల్సి ఉందన్నారు. ఈ విధానం లో పట్టణ పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరుస్తుం దన్నారు. వీజ్హూహీూ రూపొందించిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ యాక్షన్ ప్లాన్ ప్రకారం, జిల్లాలోని పారిశ్రామిక యూనిట్లను 45 రోజుల్లోపు గ్రౌండ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. దరఖాస్తు నుండి యూనిట్ స్థాపన వరకు మొత్తం ప్రక్రియలో రిసోర్స్ పర్సన్స్ , కమ్యూనిటీ ఆర్గనైజర్లు , సిటీ మిషన్ మేనేజర్లు , టౌన్ ఇంజనీర్లు మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్లు తమ తమ బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి దశలో పారదర్శకతతో వ్యవహరిస్తూ జీవనోపాధి యూనిట్ల స్థిరత్వం నిర్ధారించాల్సి ఉంటుం దన్నారు. 31 సంస్థల ద్వారా 51 రకములైన యూనిట్స్ స్థాపన కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధ్యం అవుతుందని తెలిపారు. అధికారులు, బ్యాంకులు, మరియు మద్దతు సంస్థలు సమిష్టిగా పనిచేస్తే ఈ ప్రాజెక్ట్ స్థిరమైన మార్పు తీసుకురాగలరన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అందుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ టి. సీతారామ మూర్తి, వీజ్హూహీూ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు, జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ పి. శ్రీదేవి, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "దాసరి వీరాస్వామి"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

**గండేపల్లి,మేజర్‌న్యూస్:** గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "దాసరి వీరాస్వామి" హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.వి.ఎస్. ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ఐ.టి. విభాగం ప్రొఫెసర్ డా.ఎ.వి.కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో దాసరి వీరస్వామి సమర్పించిన "థీసిస్ శీర్షిక: "అనలైజింగ్ స్టూడెంట్ అడాప్ట్ బిలిటి ఇన్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ యూజింగ్ మెషిన్



లెర్నింగ్ ఆల్గోరిథమ్స్" అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా. "దాసరి వీరస్వామి" భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివ ర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ . డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా.ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా.రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్,ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతిమ రియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది డా.'దాసరి వీరస్వామి"కు అభినందనలు తెలిపారు.




## 'ఇన్‌ఫినిటమ్' కాంపిటిషన్‌లో ఆదిత్య ప్రభంజనం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2025 సంవత్సరంలో నిట్–కాలికట్ వారు నిర్వహించిన ఇన్‌ఫినిటమ్ కాంపిటిషన్‌కు దేశంలో పలు రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక గంగరాజు నగర్‌లో గల ఆదిత్య హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు మానె జె.సమర్ధ, మన్యం సాయి అభినవ్‌లు ప్రథమ స్థానాన్ని సాధించి 25 వేల రూపాయల నగదు బహుమతిని పొందారని ప్రిన్సిపాల్ జె.మొయినా తెలిపారు. కాంపిటిషన్ విజేతలను డైరెక్టర్ నల్లమిల్లి దీపక్‌రెడ్డి అభినందించారు. ఈ విజయానికి కారకులైన ఉపాధ్యాయులను ఆదిత్య సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు.

# అర్జీల పరిష్కారం కోసం వ్యక్తిగత బాధ్యత వహించాలి

**– PGRS ద్వారా ప్రజా సమస్యల అర్జీలు స్వీకరణ**
**–కలెక్టరేట్‌లో స్వీకరించిన 137 అర్జీలు**
**–కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజలకు తమ సమస్యలను సులభంగా, సమయం ఖర్చు లేకుండా క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్న సంబంధిత అధికారుల వద్దకు నేరుగా చేరవేయడం ద్వారా పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్జీ సంబంధిత శాఖాధికారుల సమగ్ర పరిశీలనలోకి వెళ్లి, వేగవంతంగా పరిష్కారం చూపించబడుతుందనీ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో ప్రతి అధికారి వ్యక్తిగత బాధ్యత (జవాబుదారీతనం) కలిగి ఉండడం ముఖ్యం అన్నారు.పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఏ సమయంలోనైనా తమ సమస్యలను తెలియచేయవచ్చు అని తెలియ చేశారు. తూర్పుగోదావరి కలెక్టరేట్ లో సోమవారం ప్రజా గ్రీవెన్స్ రీడ్రెస్ సిస్టమ్ ద్వారా మొత్తం 137 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో రెవెన్యూ 48, పంచాయత్ రాజ్ & గ్రామీణాభివృద్ధి 34, హోమ్ 16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 8, శక్తి 5, మానవ వనరులు (పాఠశాల విద్య) 3, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం & పౌర సరఫరాలు 2, ఆరోగ్యం, వ్యవసాయం అనుబంధ శాఖలకు సంబంధించిన అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.

## రత్నప్రభా గ్రంథాలయం సందర్శించిన మంత్రి సుభాష్...



**కాజులూరు, మేజర్ న్యూస్ :** సోమవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్యులు వాసంసెట్టి సుభాష్ తన పర్యటనలో భాగంగా పల్లి పాలెం వచ్చారు. ఈ సందర్భంగా రత్నప్రభా గ్రంథాలయం సందర్శించి సంతృప్తి ప్రకటించారు. మధునాపంతుల ఫౌండేషన్ గత దశాబ్దంన్నర కాలంగా చేస్తున్న సామాజిక సేవలు, కిరణ్ మధునా పంతుల అందిస్తున్న సహకారం రత్నప్రభా గ్రంథాలయం ఫౌండర్ ప్రెసిడెంట్, ఆంధ్రీకుటీరం సంచాలకుడు మధునాపంతుల సత్యనారాయణ మూర్తి వివరించారు. అనంతరం వారిని శాలువా తో గౌరవించి కొన్ని పుస్తకాలు బహూకరించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్య వారి దృష్టికి తీసుకుని రాగా సానుకూలంగా స్పందించారు.అంతకుముందు వ్యాసేశ్వర స్వామి వారి ఆలయం లో రుద్రాభిషేకం జరుపుకున్నారు. వీరి రాకకు స్థానిక రాజకీయ నాయకులు చెరుకూరి నారాయణ మూర్తి రాజు, భాస్కరరావు మొదలైన వారు స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. శివాభిషేకం ఇంద్రగంటి రామచంద్ర గోపాలం బృందం నిర్వహించారు.

# సమగ్ర విచారణ జరిపించండి

**– నిందితులను శిక్షించండి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఈఎఫ్, ఎంఎల్‌ఎఫ్ మరియు అనుబంధ సంఘాలు కాకినాడ కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించి, దీని వెనుక వున్న శక్తులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పసుపులేటి చిన్నబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహకార్యదర్శి కాకినాడ జిల్లా ఇంచార్జ్; కాకాడ నూకరాజు మాదిగ కాకినాడ జిల్లా కోఇన్చార్జ్; వల్లూరు సత్తిబాబు మాదిగ కాకినాడ జిల్లా కో ఇంచార్జ్; అనంతపూర్ రాజు మాదిగ కాకినాడ జిల్లా కో ఇంచార్జ్; పలివెల నవీన్ మాదిగ కాకినాడ జిల్లా కో ఇన్చార్జ్; ముప్పడి శ్యామ్ మాదిగ మూడు జిల్లాల అధ్యక్షులు; దేవరపు సురేష్ మాదిగ కాకినాడ కో జిల్లా ఇంచార్జ్; అరసాల హరిబాబు మాదిగ పెద్దాపురం నియోజవర్గం ఇంచార్జ్; దివాకర్ మాదిగ, కాకినాడ రూరల్ ఇంచార్జ్; పలివెల రమేష్ మాదిగ, కాకినాడ రూరల్ మండలం ఇంచార్జ్; బి.లక్ష్మణ్, పిఠాపురం మండలం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్‌టి- సూపర్ సేవింగ్స్‌పై అవగాహన ర్యాలీ

**– ర్యాలీలో పాల్గొన్న ఎంపిడిఓ, డిప్యూటి ఎంపిడిఓలు**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్ టి, సూపర్ సేవింగ్స్ ను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పెద్దాపురం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూపర్ జీఎస్‌టి– సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన సూపర్ జీఎస్‌టి– సూపర్ సేవింగ్స్ ఉపయో గాలను ప్రజలలోకి తీసుకువెళ్ళాలని పంచాయతీ సెక్రటరీలు, సిబ్బం దిని సూచించారు. అనంతరం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, సూర్యనారాయణరెడ్డి, బి.వి.వి.రమణ, త్సలికి దొరబాబు, శ్రీనివాసరావు, జానీఖాన్, తేజ, షావలి, వెంకటేష్, కళావతి, పలువురు సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చి వేయండి

**- చింతూరు సెంటర్లో గల జూబ్లీ పార్క్,**
**అటల్ శాఖ భూమిలోని అక్రమాలను తొలగించండి**
**- ఐటిడిఏ ఏపీఓకి వినతి**



**చింతూరు,మేజర్న్యూస్ :** సోమవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఎర్రంపేటలో పాత పోస్ట్ ఆఫీస్ ముందు లైను యందు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన బహుళ అంతస్తు నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలని, అదేవిధంగా చింతూరు సెంటర్లోని అటవీ శాఖకు సంబంధించిన జూబ్లీ పార్క్గా పిలవబడే స్థలంలో సుమారు 50 కి పైగానాన్ ట్రైబల్స్ స్థిర నివాసాలు, అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారని, స్థానిక డిఎఫ్ఓకి ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కావున అటవీ భూముల్లో నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు కట్టి వ్యాపారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకుని ఫారెస్ట్ అధికారులపై, మరియు 1/70 ఉల్లంఘించి బహుళంతస్తులు కడుతూ ఉన్నా చర్యలు తీసుకోని పంచాయితీ, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చింతూరు ఐటీడీఏ ఏపీఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మీడియాకు తెలియజేస్తూ 1/70 చట్టం తీవ్ర ఉల్లంఘనకు గురవుతుందని చట్టాలను అమలు చేయాల్సిన చింతూరు రెవెన్యూ, పంచాయతీ అధికారులు ముడుపులకు అలవాటు పడి బహుళంతస్తులు నిర్మిస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా చింతూరు కేంద్రంలో ఉన్న అటవీ శాఖకు సంబంధించిన భూమి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గత ఆరు నెలలుగా చింతూరు డిఎఫ్ఓకి మరియు ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా, అటవీ శాఖ సిబ్బంది మాత్రం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఇదే అక్రమాలు ఆదివాసులు చేసి ఉంటే ఇప్పటివరకు చూస్తూ ఊరుకునేవార? అని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఆదివాసి చట్టాలు నాన్ ట్రైబల్స్కు చుట్టాలుగా మారుతున్నాయని, చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అమ్ముడుపోతున్నారని, ఇక ఇలా అయితే ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు ఏజెన్సీలో అటవీశాఖ, ప్రభుత్వ ఆర్ అండ్ బి, పంచాయతీ, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు కట్టిన నాన్ ట్రైబల్స్పై, చట్టాలు అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు వేయాలని అని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు కూరా చిట్టిబాబు, కారం సిరమయ్య, ఉయిక రత్తయ్య, కారం సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది ఉపాధ్యాయులు విధులకు హాజరు

**- ఎంఈఓ పట్నాయక్**





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** 14మంది నూతన ఉపాధ్యాయులు మండలంలో పాఠశాలల్లో విధులకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి పట్నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటన మాట్లాడుతూ మండలంలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించి 14 మంది నూతన ఉపాధ్యాయులు మండలంలో జాయిన్ అయ్యారని తెలిపారు. ఉప్పలపాడు ఉన్నత పాఠశాలకు 05, ఎల్లమెల్లి ఉన్నత పాఠశాలకు 02, తాళ్లూరు ఉన్నత పాఠశాలకు 02 మల్లేపల్లి ఉన్నత పాఠశాలకు 03, రామయ్యపాలెం పాఠశాలకు 01, మల్లేపల్లి ప్రాథమిక పాఠశాలకు 01 జాయిన్ అయి ఉన్నారు. ఈనెల 03 వ తేదీ నుండి 10వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలలో జాయిన్ అవ్వడం జరిగింది మండల పరిషత్ సంబంధించిన ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంబంధించిన ఉపాధ్యాయులు సదురు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రిపోర్ట్ చేయటం జరిగింది అన్నారు.

# ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ ప్రకటించాలి





**- ఐటీడీఏ ఎదుట కదం తొక్కిన గిరిజనులు**
**- గిరిజన ప్రతినిధులతో ఐటీడీఏ పీవో చర్చలు**

**రంపచోడవరం,మేజర్న్యూస్:** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి, ప్రత్యేక ఆదివాసీ డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం గిరిజనులు తీవ్ర స్థాయిలో ఆందోళన నిర్వహించారు. ఆదివాసీ హక్కులు, ఉద్యోగాల సాధన కమిటీ, ఆదివాసీ సంఘాలు ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు నాలుగు గంటలపాటు ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. ఐటీడీఏ ముట్టడి చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి, ప్రత్యేక ఆదివాసీ డిఎస్సీ ప్రకటించాలని, ఆది వాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.స్మరణ్ రాజ్కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశామని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, డిఎల్ఓ రాష్ట్ర నాయకులు వంతు బాల కృష్ణ, మడి మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆది వాసీ నాయకులు కంగల శ్రీని వాస్, మడకం బంగారు బాబు, లోతా రామారావు, రాజ్ కుమార్, టి.పద్మ, మద్దే టి అంజిరెడ్డి, సిరిమల్లిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుదో ్యగులతో భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టీఏసీ) ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమా ండ్ చేసారు. అలాగే ప్రత్యేక ఆదివాసీ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటిం చాలని, ఆదివాసీ ప్రాంతంలో ఉన్న 1/59,1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం-2013, పోలవరం భూసేకరణ చట్టం, హక్కులు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ముందుగా ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఆదివాసీలు ఊరేగింపుగా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయానికి చేరుకొని నాలుగు గంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి ఐటిడిఏ ముట్టడి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రతినిధులు జి.లోవ ప్రసాద్, రాజ్ కుమార్, రత్నాకర్, ఎం సూర్య కుమారి, సిహెచ్.శశి ప్రీతం, కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, కోసు లచ్చన్నదొర, కత్రం దాసు, ఎస్.బాబురావు, సిహెచ్.సన్యాసిరెడ్డి, సిహెచ్ విద్యాసాగర్, ఆదివాసీ నిరుద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు, ఆదివాసీ నాయకులు,పెసా కమిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అధికారులు హాజరుకాని సమావేశాలు ఎందుకు

**- వాడి వేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం**




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కానప్పుడు ఈ సమావేశాలు ఎందుకని పలువురు సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కుండా అన్నపూర్ణ అధ్యక్షతన వాడివేడిగా జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు బోనం సాయి బాబా తదితరులు మాట్లాడుతూ పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు వెలసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గ్రామాల్లో అంగనవాడి భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని వెలిచేరు సర్పంచ్ వేముల శ్రీనివాస్ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులు చాలీచాలని వసతులు మధ్య అద్దె భవనాల్లో ఉంటున్నారన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని నిర్మాణాలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ అసంపూర్తి అంగన్వాడి భవనాల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర స్వచ్ఛ అవార్డు అందుకున్న సందర్భంగా లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం, కార్యదర్శి కృష్ణమాచార్యులను శానిటేషన్ సిబ్బందిని, ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట్ రామన్, తాసిల్దార్ రాజేశ్వరరావు తదితరులు ఘనంగా సత్కరించారు.

## వెంకన్న అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం




ఆత్రేయపురం,మేజర్న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి నిత్య అన్నదాన పథకానికి సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్కు చెందిన మహేశ్వర రెడ్డి, అపర్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ. 1,00,016 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఎస్జిఎఫ్ సెలక్షన్లో బోర్ణగూడెం విద్యార్థులు ప్రతిభ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలో ఇటీవల నిర్వహించిన ఎస్ జి ఎఫ్ సెలక్షన్లో బోర్నగూడం బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్ 17 వాలీబాల్ విభాగంలో ఎం సత్యనారాయణ, అండర్ 14 వాలీబాల్ విభాగంలో కే రామ్ చరణ్, టి దుర్గాప్రసాద్లు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్ బాబు తెలిపారు. నవంబర్లో నిర్వహించనున్న జిల్లాస్థాయి సెలక్షన్లో విద్యార్థులు పాల్గొంటారని పిడి జి ధర్మరాజు తెలిపారు. పాఠశాల సిబ్బంది బి కృష్ణ, ప్రసాద్, పాపారావు, కోటేశ్వరరావు, శివ, విజయ్, సతీష్, సత్యనారాయణ, గంగన్న దొర, వార్డెన్ రాజబాబు విద్యార్థులను అభినందించారు.

# గిరిజనుల స్వాధీనంలో ఉన్న భూముల్లో పోలవరం భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడం అక్రమం

**- భూసేకరణ అధికారుల అక్రమాలను అడ్డుకుంటాం**

**- అధికార యంత్రాంగం సానుకూలంగా స్పందించకుంటే ఆందోళనలు ఉధృతం**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**- పోలవరం ఆర్అండ్ఆర్ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా**

**- గిరిజనుల అభ్యర్ధనలను పరిశీలిస్తాం**

**- పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి.అభిషేక్**



**ధవళేశ్వరం,మేజర్న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు భూసేకరణ కోసం తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్లో అక్రమాలను అడ్డుకుంటామని, గిరిజనుల పోరాటాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. బుట్టాయిగూడెం,పోలవరం, జీలుగుమిల్లి మ%శీ%డలాల్లోని 20 గ్రామాల గిరిజనులు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ కార్యాల యం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. తొలుత సర్ ఆర్థర్ కాటన్ సర్కిల్ నుంచి వందలాదిమంది గిరిజనులు ర్యాలీగా వెళ్ళి కార్యాలయం గేటు ఎదుట ధర్నా నిర్వహించారు. ఆందోళనల నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్ నిరసన కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. గిరిజనులు, నాయకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల అభ్యర్ధనలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పై మూడు మండలాల్లో ఇప్పటి వరకూ 5 నోటిపికేషన్లు ఇచ్చారని ప్రతి నోటిఫికేషన్లోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయని వివరించారు. గ్రామసభలు నిర్వహించలేదని వివరించారు. పీసా కమిటీల అనుమతులు సైతం లేకుండానే నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. గిరిజనుల సాగులో ఉన్న భూములను భూస్వాముల పేరుతో రికార్డులలో నమోదు చేశారని వివరించారు. ఇటువంటి అక్రమాలను అడ్డుకుని గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై పోలవరం ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సానుకూలంగా స్పందించారు. అభ్యర్థలను పరిశీలిస్తామని తెలిపారు. ఏలూరు జిల్లా కలెక్టరును, ఆర్టీవోలతో చర్చించి సమస్య పరిష్కార దిశగా చొరవ చూపిస్తానని తెలిపారు. గిరిజనులకు అన్యాయం జరగనివ్వబోమని విచారణ అనంతరం పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. దీంతో గిరిజనులు ఆందోళనలను విరమించారు.

తొలుత నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి ఏలూరు జిల్లా సిపిఎం కార్యదర్శి ఎ.రవి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బుట్టాయిగూడెం, పోలవరం, జీలుగుమిల్లి మండలాల్లో తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ జారీచేసి అక్రమ పద్ధతిలో భూసేకరణకు అధికార యంత్రాంగం తెరలేపిందని అన్నారు. గిరిజనుల సాగులో భూములు ఉన్నప్పటికీ భూ యజమానులుగా భూస్వాములను చూపించటం అక్కడి అధికారులు భూస్వాములతో కుమ్మక్కు అయ్యారని సుస్పష్టమవుతోందని అన్నారు. గిరిజనుల రక్షణ కోసం ఏర్పాటైన చట్టాలను అమలు చేయటంలో కనీసం పాలనా యంత్రాంగం విఫలమవుతోందని అన్నారు. పోలవరం భూసేకరణ పేరుతో కోట్లరూపాయలు కొల్లగొట్టే ప్రయత్నాన్ని అడ్డుకుంటామని అన్నారు - ప్రతి ఎకరాకు బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఫలితంగా 1.05 లక్షల మంది నిర్వాసితులు అవుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటి వరకూ కేవలం 12 శాతం మందికే పునరావాసం కల్పించారని, ఆలస్యంగా చేసినా అన్నీ అవకతవకలే వెలుగు చూస్తున్నాయని అన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించకపోతే భవిష్యత్తు కార్యచరణను గిరిజనులు రూపొందించుకుంటారని, ఆపోరాటానికి సిపిఎం అండగా నిలుస్తుందని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు




పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఎ దైవకుమార్, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డిఎల్పిఓ కార్యాలయ సిబ్బంది రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, హెచ్‌డబ్లూఓలు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన సేవా గుణం... పరిమళించిన మానవత్వం

**- సూర్య దినపత్రికలో వచ్చిన పేద అర్చకుడిని ఆదుకోండి అనే కథనానికి స్పందన**

**- రూ 50 వేల రూపాయలు సాయం అందించిన వట్టికూటి సత్యనారాయణ విశాలి దంపతులు**



**పెరవలి,మేజర్న్యూస్ :** సూర్య దినపత్రికలో అక్టోబర్ 12వ తేదీ వచ్చిన పేద అర్చకుడిని ఆదుకోండి అనే శీర్షిక చదివిన తణుకు పట్టణానికి చెందిన సేవాతత్పరులు వట్టికూటి సత్యనారాయణ శ్రీమతి విశాలి దంపతులు అక్టోబర్ 12వ తేదీ ఆదివారం సాయంత్రం రూ50 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత అర్చకుని కుటుంబానికి ఫోన్ పే ద్వారా అందించారు. ఈ సందర్భంగా వట్టికూటి విశాలి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సూర్య దినపత్రికలో వచ్చిన కాకినాడ జిల్లా యానం తాలూకా కోలంక గ్రామంలో నివాసం ఉంటూ దేవస్థానం అర్చకుడిగా సేవ చేసుకుంటున్న వింజరపు సత్తిబాబు అనే అర్చకుడికి యాక్సిడెంట్ లో తలకు దెబ్బ తగలడం వల్ల కాకినాడ న్యూరో స్టార్ హాస్పిటల్ లో వైద్యం జరుగుతుందని ఆ వైద్య ఖర్చులు మోయలేని ఆ అర్చకుని కుటుంబానికి వైద్య ఖర్చులకు ఎంతో కొంత సాయం చేసి ఆదుకోవాలనే వార్తను చూసి తన భర్తకు పిల్లలకు చెప్పిన వెంటనే వారు స్పందించి బాధిత కుటుంబానికి 50వేల రూపాయలు సాయం చేద్దామని ముందుకు వచ్చారని తమ కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు తాము రూ 50 వేల రూపాయలు పెరవలి మండలం సూర్య దినపత్రిక విలేకరి మరియు పెరవలి మండలం లైన్స్ క్లబ్ సెక్రటరీ సలాది ఉదయభాస్కరరావు ను సంప్రదించి సూర్య దినపత్రిక రీజనల్ మేనేజర్ కె రాజారావు ద్వారా అర్చకుని కుమార్తెకు వైద్య ఖర్చులు నిమిత్తం అందించడం జరిగిందని దాత వట్టికూటి విశాలి అన్నారు. తమ పరిస్థితి తెలిసి స్పందించి తమకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వట్టికూటి సత్యనారాయణ విశాలి దంపతులకు వారి కుమార్తెలు సమీర, రేవతి లకు బాధిత అర్చకుడి కుమార్తె వింజరపు ప్రసన్న అక్షయ ధన్యవాదాలు తెలియజేశారు.

## బాణాసంచా తయారీదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- తహశీల్దార్ వెంకటలక్ష్మీ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాణాసంచా తయారీదారులు ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, తహశీల్దార్ వెంకటలక్ష్మీ హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటలక్ష్మీ బాణాసంచా తయారీదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ బాణాసంచా కేంద్రాల వద్ద ప్రభుత్వ నిబంధనల మేరకు షెడ్‌ల నిర్మాణంతో పాటు, కార్మికుల ఇన్సూరెన్స్, గ్లౌజులు, పిపిఇ కిట్‌లు, అన్ని రక్షణా పరికరాలు, అందుబాటులో ఉంచాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## మున్సిపల్ పిజిఆర్ఎస్‌కు రెండు అర్జీలు



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇ పి.వి.సుధాకర్, ఆర్వో అచ్చుతరాజు, తాతాజి, వెంకటలక్ష్మీ, నాగేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలి

**- జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని పాఠశాలల్లో పరిసరాలు పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం మురళీ గంగాధరరావు సూచించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం.మురళీ గంగాధరరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఆకస్మిక హాస్టల్ తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో బాలికలకు బాల్య వివాహాలు, సంబంధిత చట్టాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జడ్జి మురళీ గంగాధరరావు విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్ లో విద్యార్థుల ఇబ్బందులు, అవసరాలు గురించి తెలుసుకున్నారు. పాఠశాల యాజమాన్యంతో మాట్లాడుతూ పాఠశాల పరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేసారు. పాఠశాలలో తరగతి గదులు, హాస్టల్ గదులు శుభ్రత, ఆహారం విషయంలో శ్రద్ధ చూపించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తు, ఆరోగ్యం, చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్, పాఠశాల హెడ్ కె.వి.వి. నాగ సంతోషి, టీచర్లు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుపై శిక్షణ శిబిరం..

- కృత్రిమ మేధస్సుపై ప్రతి విద్యార్థి నైపుణ్యత కలిగి ఉండాలి
: డా.డి.సునీత




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కృత్రిమ మేధస్సుపై విద్యార్థులకు 6 రోజుల శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా.డి.సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి తరం రాబోయే కాలమంత కృత్రిమ మేధస్సు పై ఆధారపడి జీవిస్తారని, కృత్రిమ మేధస్సు అనేక ప్రయోజనాలను అందిస్తుందని, పునరావృతమయ్యే పనులను ఆటోమేట్ చేయడం, ఉత్పాదకతను పెంచడం, ఇది విద్య నుండి వైద్యం, వ్యాపారం మరియు వ్యవసాయం వరకు ప్రతి రంగాన్ని ప్రభావితం చేస్తుందని సేవలు, ఉత్పత్తులను వ్యక్తిగతీకరించడానికి సహాయపడుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ప్రాముఖ్యత రోజువారీ జీవితంలో కూడా కనిపిస్తుందని, స్మార్ట్‌ఫోన్ అన్లాకింగ్, మానవులకు ప్రమాదకరమైన పనులను ఏఐ ద్వారా నిర్వహించవచ్చునని, ముఖాన్ని గుర్తించడం వంటి ఫీచర్ల ద్వారా మన రోజువారీ జీవితంలో భాగంగా మారిందన్నారు. గతంలో పరిష్కరించలేని సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగలదని, భారీ మొత్తంలో డేటాను త్వరగా విశ్లేషించడానికి సహాయపడుతుందని కాబట్టి కృత్రిమ మేధస్సు పై విద్యార్థులందరు శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్‌లో భాగంగా ఈ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులను విభజించి, 40 మంది ఒక గ్రూప్ గా శిక్షణ పొందుతారని, ఈ శిక్షణ ఎక్షిస్ పాయింట్,సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ వారిచే ఇవ్వబడుతుందని ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జెనెరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటి, మిషన్ లెర్నింగ్ , డేటా సైన్స్ , ప్రామ్టు ఇంజనీరింగ్ మొదలైన అంశాలపై శిక్షణ ఇస్తారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కె.వెంకటేశ్వర రావు, డా . ప్రయాగ మూర్తి ప్రగడ, కె . సురేశ్ కన్వెనెర్స్ గా ఎక్షిస్ పాయింట్ చెందిన శ్రావణి , యశశ్వి శిక్షకులుగా వ్యవహరిస్తారని తెలియజేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం ప్రిన్సిపల్ డి సునీత, ఎక్షిస్ పాయింట్ ,సాఫ్ట్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ మేనేజింగ్ డైరెక్టర్స్ ఆర్ వేణు, సాయి కృష్ణలు ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి.రామా రావు డా. మదీనా, డా.శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు, డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎం గ్రీన్ ఫెర్టిలైజర్స్ పరిశ్రమలో యూరియా ఉత్పత్తి చేసే వరకు దశలవారీ పోరాటానికి సిద్ధం

- రైతులను కార్మికులను ఐక్యం చేస్తాం
- భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ(ఆర్‌సిపిఐ)

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఎన్.ఎఫ్.సి.ఎల్. పరిశ్రమను ఏఎమ్ గ్రీన్ ఫెర్టిలైజర్స్ యాజమాన్యం కొనుగోలు చేసి నేటికీ సంవత్సరంనర పూర్తవుతున్నా నేటికీ యూరియా ఉత్పత్తిని ప్రారంభించలేదని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకపక్క రైతులు యూరియా దొరక్క అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్డీఏ కూటమి నేతలు యూరియా ఉత్పత్తి ప్రారంభానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం రైతు వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తున్న తీరుకు అద్దం పడుతోందని, యూరియా ఉత్పత్తి జరక్క కార్మికులు ఉద్యోగులు వీధిన పడ్డారని వారిని పట్టించుకునే నాధుడు లేడని, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన లాభం లేదని తెలిపారు. కావున ఏఎం గ్రీన్ పరిశ్రమలో యూరియా ఉత్పత్తి ప్రారంభం అయ్యే వరకు దశలవారీ పోరాటానికి భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి యూరియా ఉత్పత్తిని ప్రారంభించడానికి రైతులు మద్దతును కోరుతామని




మరియు కాకినాడ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నటువంటి ఇతర పరిశ్రమ కార్మికులను కలిసివారి మద్దతును కూడగట్టి ఐక్య కార్యాచరణగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఏఎం గ్రీన్ పరిశ్రమ వద్ద ఆందోళన నిర్వహించి అనంతరం పరిశ్రమ హెచ్ఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాపు, కాలా రమణ, శ్రీను, వి.రమణ, రామకృష్ణ, ఈశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

## పెంచిన కుమార్తె కాదంటోంది.. ఆమెకు రాసిచ్చిన మా ఆస్తి తిరిగి మాకు ఇప్పించండి

- జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించిన
వృద్ధ దంపతులు



అమలాపురం,మేజర్‌న్యూస్ : కడుపున పుట్టకపోయినా కన్న కూతురుగానే చూసు కున్న ఆ వృద్ధ దంపతులకు ఓ పెంచిన కుమార్తె అనుకోని షాక్ ఇచ్చింది.. తినో తినకో వారు కష్టపడి సంపాదించిన రెండెకరాలకు పైబడి స్థిరాస్తిని తన పేరున రాయించుకుని ఆపై మోహం చాటేసింది.. ఇప్పుడు ఉన్న ఇంటిని సైతం తనపేరున రాసివ్వాలని పట్టుబడుతోంది.. దీంతో కంటికి రెప్పలా కాపాడుతుందని నమ్మి రాసిచ్చిన భూమీ లేక బ్రతికేందుకు ఆధారం లేక నానా అవస్థలు పడుతున్నారు ఆ వృద్ధ దంపతులు.. ఈ క్రమంలోనే తమ కుమార్తెకు రాసిచ్చిన భూమిని వెనక్కు తీసుకుని తమకు అప్పగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు ఆ వృద్ధ దంపతులు.. వారు తెలిపిన వివరాలు ప్రకారం.. అల్లవరం మండలం మొగళ్లమూరుకు చెందిన వాసర్ల వెంకట నర్సయ్య, లక్ష్మి దంపతులు అండమాన్‌లో టైలరింగ్ పనిచేసుకుంటూ రెండు ఎకరాల 18 సెంట్లు కూడబెట్టారు. పిల్లలు లేని లోటు పూడ్చుకు నేందుకు బంధువుల ఇంట్లోని ఆడపిల్లను పెంచి పెద్ద చేశారు. ఆమెకు అన్ని లాంఛనాలతో వివాహం కూడా జరిపించారు. ఈక్రమంలోనే తండ్రి వెంకటనర్సయ్య పేరుమీద ఉన్న 2.18 ఎకరాల భూమిని తన పేరున రాసివ్వాలని పెంచిన కుమార్తె వాసంశెట్టి జ్యోతి అడగడంతో ప్రేమతో ఆమె పేరుమీద రాసిచ్చారు. ఆతరువాత వీరు ఉంటున్న ఇంటిని కూడా తన పేరుమీద రాసివ్వాలని కోరినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అండమాన్‌లో లీజు ప్రాతిపదికన తమ పేరుమీద ఉన్న షాపులను కుమార్తె జ్యోతి, ఆమె భర్త వీరవెంకటసత్యనారాయణలు స్వాధీనం చేసుకుని దాని ద్వారా వచ్చే అద్దెలను కూడా వారే తీసుకుంటున్నారని, దీంతో తాము బ్రతికేందుకు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తెలత్తిందని వెంకట నర్సయ్య, లక్ష్మి దంపతులు వాపోయారు. తమ కుమార్తె తమను చాలా కాలంగా చూడడం లేదని, వృద్ధాప్యంలో అనారోగ్యం పాలైనా ఆస్తులు రాయించుకునేందుకు చూస్తుంది కానీ కనీసం పట్టించుకోవడం లేదని కన్నీరు మున్నీరయ్యారు. తమ ఖాతాల్లో ఉన్న డబ్బులు సైతం తమకు తెలియకుండా కాజేశారని, ప్రస్తుతం బ్రతకడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు తెలిపారు. తమ వృద్ధాప్యంలో చూస్తుందన్న నమ్మకంతో ఉన్న ఆస్తిని అంతటినీ పెంచిన కుమార్తె వాసంశెట్టి జ్యోతి పేరున రాసిచ్చామని ఇప్పుడు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈనేపథ్యంలోనే తమ కుమార్తె పేరుమీద రాసిన దాన సెటిల్మెంట్ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి తమ పేరున తిరగరాయించాలని వారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు

## బి.శ్రీసత్య గణేష్ పార్థుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.శ్రీసత్య గణేష్ పార్థు సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. బి.శ్రీసత్య గణేష్ పార్థు ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది. బి.శ్రీసత్య గణేష్ పార్థు సమర్పిం చిన సిద్ధాంత వ్యాసం 'స్కీమ్స్ ఫర్ ఎఫెక్టివ్ ఇంటర్‌కనెక్షన్ ఆఫ్ నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ సోర్సెస్ టు ది గ్రిడ్ యూజింగ్ మల్టీలెవల్ ఇన్‌వర్టర్స్'ను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, జేఎన్‌టీ యూకే కాకినాడ ఎలక్ట్రికల్ ఔ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డా. కోట వెంకట రెడ్డి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## మారుతీ దీపావళి బాణసంచా దుకాణంలో పోలీస్, ఫైర్ అధికారుల తనిఖీలు

- దుకాణాల్లో పనిచేసే సిబ్బందికి
ఇన్సూరెన్స్ చేయించారా లేదా అని ఆరా
- కొనుగోలుదారులు లేక
ఖాళీగా ఉంటున్నాం అంటున్న దుకాణదారులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో గోదావరి జిల్లాలో పలు ప్రాంతాల్లో బాణసంచా పేలుడు ప్రమాదాలు జరిగే కొందరు ప్రాణాలు కోల్పోయిన తర్వాత పోలీస్ అధికారులు ఫైర్ అధికారులు దీపావళి బాణసంచా దుకాణాలను తరచూ తనిఖీ చేస్తున్నారు. దీనిలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో అక్టోబర్ 13వ తేదీ సోమవారం మారుతి దీపావళి హోల్ సేల్ బాణసంచా దుకాణాన్ని నిడదవోలు సీఐ తిలక్, పెరవలి ఎస్ఐ ఎం వెంకటేశ్వరావు, నిడదవోలు ఫైర్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రకారం అక్కడి వసతులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.

దుకాణంలో పని చేసే సిబ్బందికి ప్రమాద బీమా చేయించిన సంగతి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెరవలిలోని మారుతి హోల్‌సేల్ దీపావళి బాణసంచా దుకాణంయజమాని నల్లాకుల వెంకటేశ్వరరావు (కోట శ్రీను) మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఈ ఏడాది బాణసంచా దుకాణాలు అమ్మకాలు లేక వెలవెలబో తున్నాయని దీపావళి పండుగ మరో వారం రోజులు మాత్రమే ఉన్నప్పటికీ అమ్మకాలు తగినంతగా లేవని అన్నారు. బాణసంచా మతాబులు ఇతర సామాగ్రి గత ఏడాది మాదిరిగానే రేట్లు ఉన్నాయని టపాసులు ధర పెరగలేదని స్పష్టం చేశారు. ఈ ఏడాది పండుగ దగ్గరికి వచ్చినప్పటికీ అమ్మకాల ఆశించినంత లేవని ఆయన అన్నారు. తరచూ వర్షాలు పడటంతో కొనుగోలు చేసిన బానిసంచాను ఎలా దాచుకోవాలని భయపడి పండుగ మరింత దగ్గరికి వచ్చిన తర్వాతే కొందామని ఆలోచనతో కొంత మంది వ్యాపారులు రావడం లేదని అన్నారు. ఇటీవల కాలంలో వివిధ చోట్ల బాణసంచా పేలుడు ప్రమాదాలు జరిగే కొందరు ప్రాణాలు కోల్పోయిన విషయం ప్రసాద్ మాధ్యమాల ద్వారా అందరికీ తెలియటంతో బాణసంచా వైపు అంతగా రావడం లేదని తల్లిదండ్రులు వారి పిల్లలను కూడా దరిచేరనీయడం లేదని అందువల్ల ఈ ఏడాది బానసంచా వ్యాపారం అంతఅంత మాత్రమే ఉందన్నారు. దుకాణాల్లో పనిచేసే సిబ్బందికి అయ్యే ఖర్చులు జీతాలు రావడమే గగనంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ఈ వ్యాపారంలో ఉండటం మూలంగా తాము ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని కానీ గతానికి ఇప్పటికీ వ్యాపారంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. దీపావళి సీజన్ నెలరోజుల పాటు జరిగే ఈ వ్యాపారం కోసమే తమ వ్యాపార భాగస్వాములు తమతో పనిచేసే సిబ్బంది అందరం సంవత్సరం అంతా ఎదురు చూస్తూ ఉంటామని ఆయన అన్నారు.

# ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన అభివృద్ధి పనులను పూర్తిచేయాలి

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన రెండు దశలలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి ప్రణాళికలు రచించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మహేష్ తెలిపారు. ఇతర గవర్నమెంట్ స్కీమ్స్ నిధులు వినియోగించవచ్చునన్నారు. గ్రామ స్థాయిలో కమిటీలు అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. గ్రామాల్లో జీవన ప్రమాణాల్లో పెరుగుదల, యువతలో అవకాశాల పెంపు, సామాజిక సమగ్రత డిజిటల్ ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ గ్రామాభివృద్ధి మోడల్‌గా తీర్చిదిద్దాలన్నారు. ఈమేరకు సంబంధిత గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. సో మవారం స్థానిక కలెక్టరేట్ ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన గ్రామీణ అభివృద్ధి పథకమని తద్వారా ఎస్సీ ఎస్టీ గ్రామాల అభివృద్ధికి పాటు పడాలన్నారు.

కోనసీమ జిల్లాలో మొదటి దశలో 19 గ్రామాలను రెండవ దశలో 34 గ్రామాలను వెరసి 53 గ్రామాలను ఈ పథకానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 13 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. మరో 40 గ్రామాలను ప్రకటించాల్సి ఉందన్నారు. వీటిలో 20 గ్రామాలకు గ్రామీణ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఫైనలైజ్ చేసిందని తెలిపారు.

ఈ పథకం ప్రధానంగా షెడ్యూల్డ్ కులాల అధిక జనాభా కలిగిన గ్రామాలను లక్ష్యంగా చేసుకుని వాటిని సమగ్ర అభివృద్ధి చేసేందుకు రూపొందించబడిందన్నారు. ఎస్సీ మెజారిటీ గ్రామాల సమగ్ర అభివృద్ధి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనేక పథకాలను ఏకీకృతం చేసి నిర్వహించడం ప్రధాన లక్ష్యం కావాలన్నారు.

ఆరోగ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అభివృద్ధి, కనెక్టివిటీ, పారిశుద్ధ్యం లాంటి బేసిక్ రంగాల్లో అంతరాలను తగ్గించడంపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్య కేంద్రాలు, స్కూళ్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్వచ్ఛత, పెన్షన్, గృహ నిర్మాణాలు వంటి అనేక రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. నిధుల వినియోగాన్ని పథకాల సమన్వయంతో, పంచాయితీ రాజ్ సంస్థలు, జిల్లా స్థాయి కమిటీల పర్యవేక్షణతో పటి ష్టంగా అమలు చేయాలన్నారు. గ్రామాల్లో సామాజిక, ఆర్థిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సమగ్ర గ్రామాభివృద్ధి ద్వారా మానవాభివృద్ధి సాధించాలని గ్రామాలను మోడల్‌గా అభివృద్ధి చేసి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతి లక్ష్మి దేవి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, రహదారులు మరియు భవనాలు, డ్వామా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాకినాడ కమిషనర్ భావన ఐఎఎస్‌కు ఘన వీడ్కోలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా పనిచేయడం ఎంతో సంతృప్తిగా ఉందని, ఉద్యోగులు, అధికారులు అందించిన సహకారం మర్చిపోలేనిదని బాపట్ల జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయిన కమిషనర్ భావన ఐఎఎస్ పేర్కొన్నారు.

సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరిగిన వీడ్కోలు సభలో అదనపు కమిషనర్ టి.కే.సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ. పి.వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీ చరణ్, టిపిఆర్వో శైలజా, ఎ.ఇ. లచ్చరావు తదితరులు మాట్లాడుతూ కమిషనర్ భావన ఐఎఎస్‌తో కలిసి పనిచేయడం వలన పరిపాలనా విధానాలు నేర్చుకునే అవకాశం లభించిందని తెలిపారు. ఆమె మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కమిషనర్ భావన ఐఎఎస్ మాట్లాడుతూ కాకినాడ కార్పోరేషన్‌లో కమిషనర్‌గా 15 నెలలు పనిచేయడం చాలా సంతృప్తికరమైన అనుభవం. ఉద్యోగులందరి సహకారంతో ఒత్తిడి లేకుండా బాధ్యతలను నిర్వర్తించగలిగాను. ఇప్పుడు అందరూ ఒక క్రమశిక్షణతో పనిచేస్తున్నారని గమనించి ఆనందంగా ఉంది. ప్రతి ఉద్యోగి తన విధి నిబద్ధతతో చేస్తే ఎవరికి భయం అవసరం లేదు అని పేర్కొన్నారు. అలాగే ఎవరి పట్ల వ్యక్తిగతంగా కోపం లేదని, వృత్తిపరమైన క్రమశిక్షణకోసం మాత్రమే కఠినంగా వ్యవహరించానని స్పష్టం చేశారు. తరువాత ఉద్యోగులు మరియు సిబ్బంది కలిసి కమిషనర్ భావన ఐఎఎస్‌ను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం నాయకులు, సచివాలయ సిబ్బంది, మరియు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యం అరికట్టాలంటూ వైసీపీ నిరసన

– నకిలీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలి

– మాజీ ఎంపీ, పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** నకిలీ మద్యం సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని మాజీ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్ విమర్శించారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ...నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ... పిఠాపురం స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కోటగుమ్మం సెంటర్ మార్కెట్ మీదుగా ఎక్సైజ్ కార్యాలయానికి ర్యాలీగా... చేరుకున్నారు. కార్యాలయం ఎదుట నేలపై కూర్చుని నకిలీ మద్యాన్ని అరికట్టాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అక్రమ మద్యాన్ని వెంటనే అరికట్టాలని, నకిలీ మద్యం తయారీ దార్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, నకిలీ మద్యం ద్వారా ప్రాణాలు కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని, ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ మద్యాన్ని వెంటనే అరికట్టాలని నినాదాలు చేశారు. పిఠాపురం ఎక్సైజ్ సీఐ జి. వెంకటలక్ష్మికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వంగా గీత విశ్వనాథ్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని పాలన సాగిస్తుందని, పెద్ద ఎత్తున స్థావరాలు ఏర్పాటు చేసుకొని నకిలీ మద్యాన్ని తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మద్య నియంత్రణకు అనేక చర్యలు చేపట్టారని, గతంలో మద్యం షాపులు ఎక్కడో ఊరి చివరన ఉండేవని, ఇప్పుడు గుడి, బడి, జనావాసాలు అని తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ నకిలీ మద్యం ఏరులై పారుతుందని, పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు ద్వారా అక్రమద్యాన్ని సరఫరా చేస్తున్నారన్నారు. నకిలీ మద్యం తయారీదారులపై చర్యలు తీసుకోవాలని, నకిలీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండేపల్లి రామారావు (బాబి), పార్టీ స్టేట్ సెక్రటరీ బత్తుల సాయి, పార్టీ పట్టణ ప్రెసిడెంట్ రావుల మాధవరావు, పార్టీ ముఖ్య నాయకులు కొత్తెం దత్తుడు, జవ్వాది కృష్ణ మాధవరావు, ఉలవల భూషణం, వజ్రపు వీరేష్, ముమ్మిడి శ్రీను, షేక్ మొహిద్దిన్, ఆలీ, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు నల్లమిల్లి పవన్ కుమార్, కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఆనాల సుదర్శన్, పిఠాపురం మండల పార్టీ అధ్యక్షులు అడపా రఘు, కౌన్సిలర్లు సోమ రౌతు లలిత, చింతాడ నీలవేణి, పెదపాటి నాగేశ్వరరావు, బోనాసుల శివ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలపై వచ్చిన అర్జీదారులకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై వుంది

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**





**అమలాపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధి కారులపై వుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారుగా 110 అర్జీలను జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిశాంతి, డిఆర్ఓ కే.మాధవి, డ్వామా పిడి మధుసూదన్‌లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులతో సంబంధిత అధికారి మర్యాదగా ప్రవర్తించాలని, ఎండార్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని తెలిపారు వ్యవహార శైలి, పరిష్కార సరళి, విధానం సరిగ్గా లేదన్న అభిప్రాయం అర్జీదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని ఆయన స్పష్టం చేశారు. రీఓపెన్ చేసిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా దృష్టిసారించి, త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. గడువు దాటిన అర్జీలు లేకుండా సకాలంలో క్షేత్ర స్థాయిలో విచారించి పరిష్కరించాలన్నారు. అన్ని అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారంలో సంతృప్తకర స్థాయిని పెంచాలన్నారు. విజన్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నియోజకవర్గ దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ క్రియాశీలతకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్‌తోపాటు కీలక ప్రగతి సూచికల సాధనకై కూడా దృష్టి సారించాలని సూచించారు. అర్జీలన్నింటిని క్షుణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి జి.మమ్మీ, డిఇఓ షేక్ సలీం భాష, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రామన్, డిఈ పద్మనాభం, డీఎస్ఓ ఏ.ఉదయభాస్కర్, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకట్రావు, ఎండిఎం కేశవ వర్మ, ఆర్ అండ్ బి ఎస్‌సి బి.రాము, డిఎఫ్ఓ ఎం.వి.వి.ప్రసాదరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.వీ. శ్రీనివాసరావు, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కడలి పృథ్వి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** గోడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కడలి పృథ్వి పుట్టినరోజు సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంలో కడలి పృథ్వి యువత అర్ధ్వంలో ఉచిత మెడికల్ క్యాంపు & బ్లైండ్స్ స్కూల్‌లో పిల్లలకి అన్నదానం, గోడి గ్రామ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో అమలాపురం శాసనసభసభ్యులు అయితబత్తుల ఆనం దరావు, అముడా చైర్మన్ సోంబాబు, టీడీపీ కార్యదర్శి దున్నల దుర్గ, జనసేన నాయకులు పిండి రాజ, దెందుకూరు సత్తిబాబు రాజు, కడలి సత్యనారాయణ, మెడిది శంకరం, గుర్రం కృష్ణ, కంకిపాటి వీరబాబు, తిక్కరెడ్డి శ్రీను, దొంగ శ్రీను, యువత పాల్గొని కేక్ కట్ చేయించారు.

## వైస్సార్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులుగా పితాని



**అమలాపురం, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (సీఈసీ) సభ్యులుగా పితాని బాలకృష్ణని నియమించారు. ఈ సందర్భంగా ఆయనను స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువ కప్పి పుష్పమాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, సత్యనారాయణ, వైయస్‌ఆర్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి సుధా గణపతి తదితరులు పాల్గొన్నారు.